# భారతీయ జనతా పార్టీ

11, అశోక రోడ్. న్యూ ఢిల్లీ  110001

మార్చి 5, 2013

## బీజేపి జాతీయ సంహాద్దాత, ఎం.పి., శ్రీ ప్రకాష్ జవదేకర్

## గారి పత్రికా ప్రకటన

యు.పి.ఎ. పాలనలో పెద్ద మొత్తంతో కూడిన మరో కుంబకోణం వెలుగులోకి వచ్చింది. ఒకవైపు దాదాపు 34 లక్షల మంది యోగ్యులైన రైతులకు రుణాల మాఫీని తిరస్కరించారు, అంతేగాక 24 లక్షల మంది యోగ్యులుకాని రైతులకు రుణాల మాఫీ లబ్ధి కల్పించడం ఈ కుంబకోణంలో జరిగింది. ఈ విషయంలో సి.ఎ.జి. నివేదిక కండ్లు తెరిపించింది. **ఆ విషయంలో నిజంగా ఎంత పెద్ద కుంబకోణం జరిగిందో తెలుసుకోవడానికి వెంటనే సి.బి.ఐ. విచారణకు ఆదేశించాలని బీజేపి డిమాండు చేస్తున్నది.**

సి.ఎ.జి. మొత్తం 3.5 కోట్ల ఖాతాలలోనుండి 90,000 ఖాతాలను మాత్రమే పరిశీలించింది. ఇంత చిన్న నమూనా అయినప్పటికీ, దానిలో సి.ఎ.జి. లెక్క ప్రకారం 13 శాతం యోగ్యులైన రైతులకు బ్యాంకులు, ఇతర సంస్థలు యోగ్యులైన వారి పట్టీని తయారుచేసే క్రమంలోనే రుణాల మాఫీని తిరస్కరించాయి. అంతేగాక, 8.5 శాతం యోగ్యులు కాని రైతులకు అనవసరంగా లబ్ధిని అవి కల్పించాయి. వారిలో చాలా మంది అసలు రైతులుగూడా కాదు. అందువలన, అన్నీ ఖాతాలపై పరిశోధన జరిపితే తిరస్కరింపబడిన యోగ్యతగల రైతుల సంఖ్య, యోగ్యతలేకుండానే లబ్ధి పొందిన వారి సంఖ్యా రెండూ పెరిగే అవకాశం ఉన్నది. **యోగ్యులైన అందరు రైతులకూ మార్చి 31, 2013 నాడు ఉన్న రుణాలను బట్టి రుణాల మాఫీ లబ్ధిని కల్పించాలని బీజేపి డిమాండు చేస్తున్నది.**

కాంగ్రెస్ లంచగొండితనానికి ప్రతీకగా నిలిచింది. అది కామన్ వెల్త్ గేమ్స్ కానివ్వండి, 2జి, బొగ్గు కుంబకోణం, హెలికాప్టర్ల కుంబకోణం, ఇప్పుడు రైతుల రుణాల మాఫీలో కుంబకోణం – దీనిలో యోగ్యులు కాని వారు లబ్ధి పొందారు, దానికి దేశం వెల కట్టవలసి వస్తున్నది.

దాని అసలు పదకంలోనే తప్పిదాలు ఉన్నాయి, చిన్న మధ్య తరగతి రైతులెవరైతే రుణాలను షాహుకార్ల దగ్గర తీసుకొంటారో వారికి దీనిని వర్తించలేదు. 1997 తరువాత రుణాలు తీసుకొన్న వారికి అందరికీ ఈ లబ్ధిని కల్పించి ఉండాల్సింది. అటువంటి వారెందరో కష్టపడి ఆ రుణాలను కట్టేశారు, అందువలన వారికి ఆ ఉపకారం అందలేదు.
ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే, కొన్ని స్వల్ప రోక్షం ఇచ్చే సంస్థలకు (ఎం.ఎఫ్.ఐ.) యోగ్యత లేనప్పటికీ లబ్ధి పొందాయి. అటువంటి ఖాతాలలో సాక్ష్యాలను చేరపడానికి, దిద్దడాలు, మార్పులు చేయడం లాంటివి తలపెట్టినట్టు సి.ఎ.జి. గుర్తించింది, అటువంటి చర్యలన్నీ మోసపూరితమైనవి కనుక అవన్నీ కుంబకోణంలో భాగంగా పరిగనింప బడతాయి. ప్రజాసొత్తును యోగ్యతలేని వారికి చెందింది. సి.ఎ.జి. వెలుగులోకి తెచ్చిన ఇతర చర్య, ఆరు శాతం మంది రైతులకు వారికిందవలసిన ఉపకారం అందలేదు. చాలామంది రైతులకు రుణాల రాయితీలు ఇచ్చినట్టు పత్రాలు ఇవ్వనందున వారికి మరలా క్రొత్త రుణాలుపొందే అవకాశం లేకుండా పోయింది. **బాధ్యులను గుర్తించి, నేరం తలపెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపి డిమాండు చేస్తున్నది.**

రుణాల మాఫీ చేసినప్పటికీ, వ్యవసాయరంగం ఇంకా సంకట పరిస్థితులను ఎదుర్కొంటున్నది. రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, నీరు, విద్యుత్, డీసల్ ధరలు వరుసగా పెరగడం వలన వ్యవసాయం లాభసాటిగా లేకుండా పోయింది. సి.ఎ.సి.పి. సంస్థ లెక్కల ప్రకారం కనిష్ట మద్దతు ధర (ఎం.ఎస్.పి) కి రైతు ఉత్పత్తి ఖర్చులకి మధ్య వ్యత్యాసం తగ్గిపోతుందనే విషయాన్ని ఎత్తిచూపుతున్నది. యు.పి.ఎ. పాలనలో వ్యాపార విలువలు రైతన్నకు వ్యతిరేకంగా తయారయ్యాయి. **రైతన్న భరించే ఉత్పత్తి ఖర్చులకు మరో 50 శాతం కలిపి ఎం.ఎస్.పి.ని నిర్ణయించాలని స్వామినాథన్ కమిటీ సిఫార్సులను ప్రభుత్వం ఒప్పుకోవాలని బీజేపి డిమాండు చేస్తున్నది.**

**(రాం కృపాల్ సిన్హా)**
కార్యదర్శి, బీజేపి పార్లమెంటరీ పార్టీ